కర్నూలు | నంద్యాల
వార్త
20 మే 2026 బుధవారం పేజీలు 4

# ఎస్సీలకు అన్నివిధాల అండదండగా ఉంటాం

– గత ప్రభుత్వ అరాచకాలను ఎండగడదాం
– మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత

**బేతంచెర్ల, మే 19, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎస్సీలపై కొనసాగించిన దౌర్జన్యాలను ఎండగడుతూనే కూటమి ప్రభుత్వం ఆ వర్గాలకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని డోనన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిఎం చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఎస్సీలపై గత ప్రభుత్వంలోజరిగిన దుర్ఘటనలను ఎండగడుతూ పట్టణంలోని రేగిమానుపేట, కోట పేట నందు ఆమె మంగళవారం పర యటించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్ సు బ్రమణ్యంను హత్యచేసి డోర్ డెలివరి చేయడం తీవ్ర అన్యాయమన్నారు. సామాన్య కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడిందని ఆమె పేర్కొన్నారు. అలాగే ఎస్సీ కాలనీలు, ఎస్సీల పట్ల గత ప్రభుత్వం వివక్షత చూపడం వల్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉండి ఎసీ ్సలకు రక్షణ కల్పించడంతో పాటు గతంలో జరిగిన దౌర్జన్యాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతుందన్నారు. అలాగే కాలనీల అభివృద్ధిని ప్రత్యేకంగా చేపడుతున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరిగతిన పరిష్కరిస్తామని ఆమె హామి ఇచ్చారు. ఆమెతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, బీమేశ్వర్‌రెడ్డి, క్రిస్టియన్‌సెల్ నాయకులు మేకల నాగరాజు, రూబెన్, కౌన్సిలర్ రామగోపాల్, లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**గడివేముల, మే 19, ప్రభాతవార్త;**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొరటమద్ది గ్రామానికి చెందిన సి.మహేశ్వరికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.32,515 నగదును మంగళ వారం ఎమ్మెల్యే స్థానిక కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడూ హృద్రోగ సమస్యలతో బాధపడేవారు, ఆపరేషన్లు చేయించుకున్న వారు, ఆసుపత్రిలో చికిత్స పొందిన వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకో వచ్చున్నారు. ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.సుకుమార్ ఆచారి ఉన్నారు.



# వర్గపోరు..బట్టబయలు..!

- తిక్కారెడ్డి వర్గీయులు వర్సెస్ రాఘవేంద్రరెడ్డి వర్గీయులు..
- పంచాయతీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ల మాటల యుద్ధం..
- పరస్పరం ఒకరిపై ఒకరు విమర్శనాత్మక విసర్లు..
- చేతులు కలిపే సమయంలో పోలీసులు రంగప్రవేశం..
- ఇరు వర్గాల సంవాదంను అదుపు చేసిన ఎస్ఐ రమేష్‌రెడ్డి..
- కోసిగిలో వేడెక్కిన పచ్చ రాజకీయం..
- అధికార పార్టీలో భగ్గుమన్న వర్గపోరు..

• వివరాలు 2లో



" కోసిగిలో పచ్చ రాజకీయం వేడెక్కింది.. అధికార పార్టీలో వర్గపోరు బట్టబయలైంది..జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి,మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి వర్గీయుల మధ్య సఖ్యత కొరవడింది.. దీంతో తెలుగు తమ్ముళ్లు మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి.. ఇందులో భాగంగానే మంగళవారం కోసిగిలోని పంచాయతీ కార్యాలయంలో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. పరస్పరం ఒకరిపై ఒకరు విమర్శనాత్మక విసర్లతో ఆ ప్రాంతం దద్దరిల్లింది..ప్రభుత్వ కార్యాలయాల్లో రాఘవేంద్రరెడ్డి వర్గీయులు మాత్రమే ముందుండి పనులు చేసుకోవడంతో పాటు పలు ప్రభుత్వ కార్యాక్రమాలకు హాజరవుతుండడంతో ఈ పరిస్థితిని తిక్కారెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు.. దీంతో పంచాయతీ కార్యాలయంలో ఇరు వర్గాలు చేసిన హంగామా ఉద్రిక్తతలకు దారి తీసింది.. ఒకరిపై ఒకరు చేతులు కలుపుకునే సమయంలో పోలీసులు రంగప్రవేశం చేసారు..అంతేకాక ఎస్ఐ రమేష్‌రెడ్డి ఇరు వర్గాల వారిని వేరు వేరు చేసి వారి సంవాదంను అదుపు చేసారు..కోసిగి పట్టణంలో మంగళవారం చేటుచేసుకున్న ఈ ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది.. "

**కోసిగి, మే 19, ప్రభాతవార్త :**
కోసిగిలో టీడీపి పరిస్థితి మేడిపండు చందంగా ఉంది.. పైన అంతా సవ్యంగా ఉన్నట్లు కనిపిస్తున్నా..క్షేత్రస్థాయిలో మాత్రంపరిస్థితి అధ్వాన ్నంగా ఉంది..ముఖ్యంగా గతం టీడీపి జెండాలు మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వలేదనే మీమాంసలో తమ్ముళ్లు ఉన్నారు మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలంలోని టీడీపీలో నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన ్న చందంగావ్యవహరిస్తున్నారు.. నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీగా రాఘవేంద్రరెడ్డి వ్యవహరిస్తుండగా, మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డిలు ఏ కార్యక్రమం కూడా కలిసి పని చేసిన దాఖలాలు లేవు.. ఎవరి కార్యాలం వారిదే.. ఎవరి క్యాడర్ వాళ్లకే.. ఎవరి కార్యక్రమాలువాళ్లవే..క్యాడర్ కూడా రెండు వర్గాలుగా విడిపోయి పనిచేస్తున్నాయి. కాగా..

# కాసులతో..కనికరం..!

: గంజాయితో పట్టుబడిన వ్యక్తులు
: కాసులతో కనికరం చూపించిన ఖాకీలు..

**ఆదోని క్రైమ్, మే 19, ప్రభాతవార్త:**
ఆదోని పట్టణంలో గంజాయి తీసుకుంటున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, అనంతరం కేసు నమోదు చేయ కుండా మధ్యవర్తి ద్వారా.. 10వేల రూపాయలు ఫోన్‌పే చేయించు కున్నారనే ఆరోపణలు పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వారం రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో ఇద్దరు కానిస్టేబుళ్లు డబ్బులు తీసుకుని, వాటిని సీఐకి ఇవ్వాలని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై అధికారికంగా ఎలాంటి ధృవీకరణ లేకపోయినా, పట్టణంలో పోలీసుల వ్యవహార శైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గంజాయి వంటి మాదక ద్రవ్యాల కేసుల్లో నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, డబ్బులు తీసుకుని వదిలేశారనే ప్రచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇంధన పొదుపుకై బస్సు ఎక్కిన డోన్ ఎమ్మెల్యే కోట్ల

: స్వగ్రామం లద్ధగిరి నుంచి డోన్ వరకు పల్లెవెలుగు బస్సులో ప్రయాణించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి..



**వెల్దుర్తి,మే 19, ప్రభాతవార్త :**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల ఇందన పొదుపు కోసం తన కాన్వాయ్ లోని వాహనాలు తగ్గించిన విషయం తెలిసిందే. సీఎం అడుగుజాడల్లోనే డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి నడుచుకున్నారు. కోడుమూరు మండలంలోని తన స్వగ్రామమైన లద్దగిరి గ్రామం నుంచి మంగళవారం డోన్ ఆర్టీసీ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సులో ఎక్కి ప్రయాణికులతో కలిసి డోన్ వరకు ప్రయాణించారు. ఈ బస్సు వెల్దుర్తి మీదుగా డోన్ కు వెళ్ళింది. వెల్దుర్తిలో ఆగిన సమయంలో డోన్ ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేశారు. వెల్దుర్తి గ్రామ టిడిపి నాయకులు చిన్న గోపాల్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్ బస్సులోకి ఎక్కి డోన్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల చెరువు మాజీ ఎంపిటిసి శివ తదితరులు పాల్గొన్నారు

# జగన్ దళితులకు మేనమామ కాదు.. కంస మామ : గుడిసె ఆది కృష్ణమ్మ

: వైసీపీ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని ఆరోపణ



**కర్నూలు హాస్పిటల్ మే 19 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, తర్వాత దళితులు, బీసీలు, మైనార్టీలను తీవ్రంగా మోసం చేశారని ఆమె ఆరోపించారు. దళితులకు మేనమామనని చెప్పుకునే జగన్, వాస్తవానికి దళితులను ఊచకోత కోసిన కంస మామలాగా వ్యవ హరించారని విమర్శించారు. దళితులపై దాడులు, హత్యలు జరిగాయని వ్యాఖ్యవైసీపీ పాలనలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, డాక్టర్ సుధాకర్ ఘటనతో పాటు దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించి దళిత వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. అందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు గట్టి గుణపాఠం చెప్పి 11 స్థానాలకే పరిమితం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపు తెలుగుదేశం పార్టీ ఎప్పటినుంచో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికే కట్టుబడి పనిచేస్తోందని ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినేనని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలకు మద్దతుగా నిలిచి జగన్ పార్టీని పూర్తిగా తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎండలు పెరిగాయ్.. జాగ్రత్త

: జిల్లాలో తీవ్రమైన ఎండలు, వడగాల్పులు
: అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచన

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :**
జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేకించి వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు బయటకు రాకూడదని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా గొడుగు, టోపీ ఉపయోగించాలని, కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజల్లో వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్య ప్రదేశాల్లో త్రాగునీరు, చలివేంద్రాలు, నీడ



సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ, నిర్మాణ, పారిశ్రామిక కార్మికులకు త్రాగునీరు అందుబాటులో ఉంచడంతో పాటు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో పనులు చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# బొలెరో-బైక్ ఢీకొని.. ఇద్దరు దుర్మరణం..!

: ఐదుగురికి తీవ్ర గాయాలు

**ఆదోని క్రైమ్, మే19 ప్రభాతవార్త :**



ఆదోని-సిరుగుప్ప ప్రధాన రహదారి పై ఎన్‌డీబీఎల్ జిన్నింగ్ ఫ్యాక్టరీ సమీపంలో మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా విషాద ఛాయలు నింపింది. సమాచారం మేరకు, కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప తాలూకా రారావి గ్రామంలో బంధు వుల అంత్యక్రియలకు హాజరై తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న బొలెరో వాహనం ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న హాళగుంద మండలం వందవగలి గ్రామానికి చెందిన మర్రిస్వామి (52) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే సమయంలో సమీపంలో ప్రయాణిస్తున్న ఆటోను కూడా బొలెరో వాహనం ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఎమ్మిగనూరుకు చెందిన బోయ రంగమ్మ ప్రాణాలు కోల్పోయింది. ప్రమాదంలో నాగరాజు పరిస్థితి విషమంగా ఉండగా, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారు ఆస్పరి మండలం ముత్తుకూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ మండలం మండగిరి ప్రాంతాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. స్థానికుల సహాయంతో గాయపడిన వారిని వెంటనే ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఇస్వ ఎస్ఐ మహేష్ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి అతివేగమే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం

– వైకాప రాష్ట్రరైతు విభాగం కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

**పగిడ్యాల, మే 19, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్నిరంగాలలో ఘోరంగా విఫలం చెందిందనీ వైకాప రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పర్వతరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం గణపురంలో మంగళవారం మధ్యాహ్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర వస్తులధర ఆకాశాన్ని అంటడంతో సామాన్య ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులకు గురతున్నారు. పెట్రోలు, డీజల్ ధరలు పెరుగిపోతున్నాయి, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ధరలు గమనిస్తే చాలా వ్యత్యాసంవున్నాయన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పెట్రోల్, డీజల్ ధరలపై నారా లోకేష్ విపరీతంగా యాగీ చేశారు. ఇప్పుడు రాష్ట్రకూటమి ప్రభుత్వలో ధరలు పెరిగిపోతుంటే నారా లోకేష్ ఏమి చేస్తున్నారనీ, అధికారంలో వున్నారు కదా ధరలు తగ్గించవచ్చుకదా అనీ ప్రశ్నించారు. కేసి కెనాల్ ఆయకట్టుకు సకాలంలో నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారనీ, జగన్మోహన్‌రెడ్డి పాలనలో మే నెల వరకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలేదనీ, రైతులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకొనే



నాథుడు కరువయ్యారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వంకోల్పోయిన నిర్వాసితుల కుటుంబాలలో చదువుకున్న నిరుద్యోగులకు జివో 98 ప్రకారం ఇంటికి ఒక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేయడం జరిగిందనీ, అయితే అచరణకుమాత్రం శూన్యమన్నారు.ఉద్యోగ అవ కాశాలు కల్పించాలనీ నందికొట్కూరు పట్టణంలో 54రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టినా పట్టించుకొనే వారు లేరన్నారు. కూటమి ప్రభుత్వం అన్నిరంగాలలో ఘోరంగా విఫలం చెందిందనీ వైకాపా రాష్ట్రరైతు విభాగం కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువజన విభాగం వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఉన్నప్పటికి మాట్లాడలేదు. గ్రామ మాజీ సర్పంచ్ పర్వతరెడ్డి ప్రతాపరెడ్డి, వైకాపా నాయకులు రమేష్ నాయుడు, మాజీ మార్కెట్‌యార్డు చిన్న మల్లారెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ కనెక్షన్లపై విజిలెన్స్ అధికారుల.. దాడులు

వార్తా ప్రభావం

**హాలహర్వి, మే 19, ప్రభాతవార్త;**
వార్తా దినపత్రికలో సోమవారంనాడు అక్రమ విద్యుత్ కనెక్షన్లపై చర్యలేవీ.. అనే వార్తా కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన జిల్లా విజిలెన్స్ అధికారులు మండలంలో దాడులు నిర్వహించారు. హాలహర్వి మండలంలోని బాపురం, పచ్చారపల్లి, నిట్రవట్టి గ్రామాల్లో మంగళవారం విద్యుత్ కనెక్షన్లపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి, విద్యుత్ కనెక్షన్ల మోటార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇంజనీర్ శోభన్‌ప్రసాద్ మాట్లాడుతూ బోర్లు, బావులు ఉన్న రైతులకు మాత్రమే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. బోర్లు, బావులు లేని పొలాలకు తహసీల్దార్ అనుమతి లేకుండా విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన తెలిపారు. అనుమతి లేని అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు విచారణలో తేలితే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని వ్యవసాయ బోర్లు, బావులకు ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్ననయో వివరాలను ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్, విద్యుత్‌శాఖ అధికారులు రామాంజనేయులు, శ్రీనివాసులు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఆటో బోల్తా..!

: కూరగాయల మహిళా వ్యాపారి మృతి, మరో ఇద్దరికి గాయాలు

**గోనెగండ్ల, మే, 19, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కూరగాలయ మహిళా వ్యాపారి వరలక్ష్మి (56) మృతి చెందింది. అలాగే ఆటో డ్రైవర్ మద్దిలేటి, ఆయన భార్యకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు అందించిన సమాచారం మేరకు వరలక్ష్మి ది సొంత గ్రామం గూడురు. అయితే ఆమెకు సంతానం కలగలేదు. గత కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందడంలో ఒంటిరిగా ఉండలేక తన తమ్ముడు తెలుగు శ్రీనివాసులు ఉన్న బెళగల్ గ్రామం కు చెరింది అక్కడ కూరగాయల వ్యాపారం చేస్తు జీవనం సాగిస్తుంది. ప్రతి రోజు తెల్లవారు జామున ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్ కు వెళ్లి అక్కడ కూరగాయలు కొని ఆటోకు వేసుకొని బెళగల్ చేరి అక్కడ వ్యాపారం చేసేంది. దిన చర్యలో బాగంగా మంగళవారం తెల్లవారుజామున ముడుమలగుర్తి గ్రామానికి చెందిన మద్దిలేటి తన సొంత ఆటోలో ఎమ్మిగనూరుకు వెలుతుండగా అదే ఆటోలో వరలక్ష్మి ఎక్కింది. అయితే చిన్నమరివీడు గ్రామం సమీపంకు రాగానే ఎదురుగా లైట్లు వేసుకొని వాహనం రావడంతో దారి కనిపించక పోవడంతో మద్దిలేటి తన ఆటోను రోడ్డు కిందకు దింపాడు. ఆ తరువాత రోడ్డు పైకి ఆటోను ఎక్కించే క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటో కింద వరలక్ష్మి పడి చిక్కుకోవడంతో తలకు తీవ్రగాయ ం కావడంతో రక్తస్రావం జరిగింది. దీంతో వరలక్ష్మి అక్కడి క్కడే మృతి చెందింది. ఆటోలో ఉన్న డ్రైవర్ మద్దిలేటి ఆయన భార్య ఇద్దరికి తీవ్రగాయలయ్యాయి. వారిని చికిత్స నిమిత 0 ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తమ్ముడు శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రబాబు తెలిపారు.

# 578 ప్రజా పిర్యాదుల పరిస్కారానికి వేగవంతమైన చర్యలు



**నంద్యాల, మే 19, ప్రభాతవార్తప్రతినిధి :** అళ్లగడ్డ పట్టణంలో ఈ నెల 15న తేదిన వన్ మంత్ పోర్ విజిట్ కార్యక్రమము కింద నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదికలో స్వీకరించిన పిర్యాదులను వేగవంతముగా పరిష్కరించేందుకు అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. మంగళవారము సాయంత్రము జూమ్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సంబందిత శాఖల అదికారులతో పిర్యాదుల పరిస్కరప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ మొత్తం31 ప్రభుత్వం శాఖలకు సంబందించిన 578 పిర్యాదులు అందగా వాటి పరిస్కారానికి 93 మంది అదికారులను నియిమించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కేవలము 34దరఖాస్తులు మత్రమే పరిస్కారమైన నేపద్యములో మిగిలిన 544 పిర్యాదునలెఉ త్వరితగతిన పరిస్కరించేందుకు అదికారులు బాద్యతాయుతముగా వ్యవహరించాలని సూచించారు. పింఛనులకు సంబందించి 181 రెవున్యూవాఖకు 106 సర్వే విబాగానాకి 93 మున్సుపల్ అడ్మినిస్టేవ్‌కు 66 పంచాయతీరాజ్‌కు 30 పోలీస్ శాఖకు 10 వ్యవసాయానికి 10 అర్‌డబ్యుయస్ 9 జలవనరుల శాఖకు 9, హౌసింగ్‌కు 7స్కూలు 7 తదితర శాకలకు సంబందించి మొత్తం 578 పిర్యాదలు వచ్చినట్లు కలెక్టరు తెలిపారు.ప్రతి పిర్యాదును అదికారులు వ్యక్తిగతంగా పరిశీలించి పిటిషనర్లను స్వయంగా కలుసుకుని సమస్యల మూలాలను తెలుసుకోవాలని అదేశించారు. సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపిన తర్వాత మాత్రమే దరఖాస్తులను క్లోజ్ చేయాలని పరిస్కార నివేదికలు స్పష్టంగా మరియు పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. పింఛనుల విషయంలో అర్హత అనర్హత అంశాలను స్పష్టంగా దరఖాస్తుదారులకు తెఇయ చేయాలని చెప్పారు. రెవున్యు సర్వే వాకలకు సంబందించి వివాదల్లో ఇరువర్గాల వారికి నోటీసులు ఇచ్చి పలిపించి చర్చల ద్వారా సమస్యలను పరిస్కరించాలని చెప్పారు. అర్ అండ్‌బి పంచాయితీ రాజ్ ఇంజనీరింగు శాఖల పరిదిలో సిసి డ్రైనేజి వంటి మౌలిక సదుపాయల పనులకు సంబందించి అనుమతుల కోసం పంపించాలని అదేశించారు.ప్రభుత్వం శాకల పరిదిలో పెండింగులో ఉన్న సమస్యలపై నిరంతర పర్యవేణ కొనసాగించాలని కేవలము స్పందించి వదిలి వేయకుండా పూర్తి స్థాయిలో పరిస్కారం అయ్యే వరకు ఫాలో అప్ చర్యలు చేపట్టాలని కలెక్టరు స్పష్టం చేశారు.

# వెదురు ఉప రంగంపై అవగాహన సదస్సు



**ఆళ్లగడ్డ, మే 19, ప్రభాతవార్తః** డ్వాక్రా సంఘాల్లోని మహిళా రైతులు అదనపు ఆదాయం కొరకు ఇండస్-ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతులు వెదురు పంట సాగుచేస్తే మూడు సంవత్సరాల తర్వాత ప్రతిసంవత్సరం లక్షరూపాయలు అదనంగా ఆదాయం పొందవచ్చని డ్వాక్రా సంఘాల జిల్లా అధికారి రంగారావు, నాయక్, ఫారం ఏపీఎం సురేష్, వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ విజయ్‌గోపాల్‌లు పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయం నందు వెలుగు ఏపీఎం విజయగోపాల్ ఆధ్వర్యంలో సీసీలకు, డ్వాక్రా సంఘాల నాయకురాళ్ళకు వెదరుపంట సాగుపై ఇండస్-ట్రీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అవగాహన కల్పించారు. 37 సెంట్ల భూమిలో 60మొక్కలు నాటుకోవచ్చని మూడు సంవత్సరాల అనంతరం మహిళా రైతులకు రూ.లక్ష రూపాయలు వెదరు పంట ద్వారా పొందవచ్చున్నారు. తెలిపారు. వెదరు పంట మధ్యలో అంతరపంటలు వేసుకునే అవకాశం ఉంటుందని మహిళా రైతులు వెదురు పంటలు వేసుకునేలా వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులు సిబ్బందికి సూచించారు.

# బడి పిలుస్తోంది



**ఆళ్లగడ్డ, మే 19, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండలంలో ప్రభుత్వ బడి పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఆళ్లగడ్డ మండల స్పెషల్ అఫీసర్ హరిగోపాల్, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడివో నూర్జహాన్, ఎంఈవో శోభా వివేకవతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ దస్తగిరమ్మ, స్వాతి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈసందర్భంగా ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల ఇళ్ళ వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూస్, రుచికరమైన మధ్యాహ్నభోజనం, డిజిటల్ బోధన, నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవల గురించి అవగాహన కల్పించారు. పిల్లలను తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేకంగా అవగాన కల్పించారు.

# దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి



**నంద్యాల మున్సుపాల్టి, మే 19, ప్రభాతవార్త :** జగన్‌మోహన్‌రెడ్డి 5సంవత్సరాల పాలనలోఅయన అనుచరులు దలితులను ఊచకోత కోచారని రెచ్చిపోచిన దాడులకు పాల్పపడ్డారని నా ఎస్సి, యస్‌టిలంటూ నమ్మించిమోసము చేశారని అందుకు జగన్‌మోహనప్‌రెడ్డి దళిత ద్రోమిని తెలుగు దేశం పార్టి జిల్లా ప్రదాన కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ అన్నారు. మంగలవారము తెలుగు దేశం పార్టి కార్యాలయంఒ దళితులపై జరిగిన దాడులను సూచించే వాల్ పోస్టర్లను అవిస్కరించారు. ఈసందర్బముగా పిరోజ్ మాట్లాడుతూ జగన్ 5సంవతసరాల పాలనలో 200మంది కి పైగా దళితులరు దారుణంగా హతమార్చారన్నారు. జగన్‌హయాంలో దళితులను ఎంత గా ఊచకోత కోశారో దళిత డాక్టరు సుదాకరు డ్రైవరు సుబ్రమణ్యం డాక్టరు అచ్చెన్న ఘటలనే చెబుతున్నాయన్నారు,. జగన్‌పాలనలో దలితులపై దాడులుదౌర్జన్యాలు విపరీతముగా పెరిగాయాని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలలతో సహావివరించింది, టిడిపి ఐదేళ్ల పాలనలో 811మందిపై దాడులు జరిగితే వైసిపి పాలనలో56981మందిపై దాడులు అరాచకాలు జరిగాయన్నారు. 214న2019తో పోలిస్తే వైసిపి హయాంలో దళితులపై 10రెట్లు దాడులు జరిగాయి. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనె ఎస్సి,సబ్ ప్లాన్‌నిదులు రూ 27000కోట్లు ఎయష్టి సబ్‌ప్లాన్ నిదులు కేవలం 5000కోట్లు మొత్తం రూ 33వేల కోట్లను దారి మల్లించి దలితులకుఅన్యాయం చేశారు. కోట్లాది రూపాయలు బ్యాంక్ సబ్సిడీ లోనుల కోల్పాయని చెప్పారు.

# ఏడంతస్తుల రాజగోపురానికి 2.30 కోట్లు మంజూరు..

**వెల్దుర్తి, మే 19, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లోని రామళ్లకోట గ్రామంలో ఉన్న వనం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ గాలిగోపుర నిర్మాణానికి గ్రామ టిడిపి నాయకులు రామకృష్ణ ఆచారి తన వంతుగా రూ 23 లక్షలు విరాళాన్ని దేవాదాయ శాఖకు అందించారు. ఏడంతస్తుల రాజ గోపురం నిర్మాణానికి రూ. 2.30 కోట్లు అవసరమని దేవాదాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు తీసుకున్నారు. వీటిలో 10 శాతం ఎవరైనా చెల్లిస్తే 90 శాతం దేవాదాయ శాఖ మంజూరు చేస్తుందని అధికారులు తెలుపగా గ్రామ నాయకుడు రామకృష్ణ ఆచారి ముందుకు వచ్చి రూ.23 లక్షలు విరాళంగా అందించారు. వీటిని డిడి రూపంలో అధికారులకు అందజేస్తున్నామన్నారు. దీంతో రాజగోపాలం నిర్మాణానికి రూ. 2.30 కోట్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాధవస్వామి, రామస్వామి, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు అవుకులో మెడికల్ దుకాణాలు బంద్



**అవుకు రూరల్, మే 19, ప్రభాతవార్తః** అఖీల భారత కెమిస్టుల సమాఖ్య నిర్వహిస్తున్న అల్ ఇండియా సమ్మెలో భాగంగా బుధవారం అవుకు పట్టణం మరియు మండలంలోని మందుల దుకాణాలన్ని మూసివేస్తున్నట్లు అవుకు మెడికల్ అసోసియేషన్ వారు మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయం నందు సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ వెంగల్‌రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా అసోసియేషన్ మెంబర్స్ మాట్లాడుతూ అన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పొరేటర్ సంస్థల అధిక డిస్కౌంట్‌లు నిలిపివేయాలని, నకిలీ మందుల అమ్మకాన్ని నివారించాలనే మూడు డిమాండ్లతో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ మెంబర్స్ మేడం రవిశంకర్, కొండూరు సురేష్‌బాబు, జూటూరు సత్యనారాయణ, వంశి, సాయి గణాచారి సంపత్, వంకదారి సతీష్, సన్నితి శివ, రాజు కుళాయి, అపోలో సిబ్బంది, శివ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకులపాడు లో బడి పిలుస్తోంది కార్యక్రమం..



**వెల్దుర్తి, మే 19, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామంలో మంగళవారం బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూల్ డిఇఒ ఎల్.సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీఈఓ తో పాటు వెల్దుర్తి ఎంఈఓ 1 ఇందిర చెరుకులపాడు గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు కూసనపల్లి డిబేట్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నుంచి దుస్తులు స్కూల్ బ్యాగ్, షూలు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతోపాటు తల్లికి వందనం కూడా విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. ప్రస్తుత సాంకేతిక పరంగా కూడా విద్యార్థులకు డిజిటల్ తరగతులు సైతం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకులపాడు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల, కొసనాపల్లి డిపెప్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



**మంత్రాలయం, మే 19, ప్రభాతవార్త;** మండలంలోని వగరూరు గ్రామంలో వడదెబ్బతో ఉపాధి కూలీ కురువ బజారి(50) మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారంనాడు ఉపాధి పనులకు వెళ్లి వచ్చిన కురువ బజారి ఇంటికి రాగానే అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స చేయించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఎండ తీవ్రత కారణంగా కురువ బజారి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, పత్తికొడ అసెంబ్లీ పరిశీలకులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు వై.ప్రదీప్‌రెడ్డి, వై.ధరణిరెడ్డి ఫోన్‌లో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదును కుటుంబ సభ్యులకు అందించారు. వడదెబ్బతో మృతిచెందిన కురువ బజారి కుటుంబానికి అండగా నిలవాలని ప్రభుత్వం తరపున వచ్చే ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# దళిత ద్రోహి జగన్..



**ఆలూరు, మే 19, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గారు ఈరోజు కర్నూల్ జిల్లా ఆలూరు పట్టణం లోని ఇంద్రనగర్ లో మారెమ్మ అవ్వ టెంపుల్ దగ్గర దళితుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది మేడం గారు మాట్లాడుతూ గత గడిచిన జగన్ రెడ్డి ప్రభుత్వ హయములో ఎంతో మంది దళితులని పొట్టన పెట్టుకున్నాడని, వాళ్ళ పార్టీ అనంత బాబు దళితుణ్ణి చంపి డోర్ డెలివరీ చేసాడని, మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ నీ హింసిస్తే చివరకు ఆత్మ హత్య చేసుకున్నాడు, అలాగే దళిత బిడ్డలని స్టేషన్ కి పిలిపించి అక్రమ కేసులు పెట్టి శిరోమండనలు చేసాడని ఇవి కొన్ని మాత్రమే చాలా చేసాడని కానీ మా టీడీపీ ప్రభుత్వం దళితులకు పెద్ద పీట వేసి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించిందని, కార్పొరేషన్ రుణాలు ఇచ్చి గౌరవంగా బ్రతికేలా ఉపాధి కల్పించిందని మరోసారి దళిత ముసుగులో రావడానికి ప్రయత్నిస్తున్న జగన్ రెడ్డి మాయ మాటలు నమ్మి మోసపోవొద్దని తెలియజేయడం జరిగింది.

# ప్రైవేట్ పాఠశాల వద్దు.. ప్రభుత్వ పాఠశాల ముద్దు..



**డోన్, మే 19, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి ఉంగరాని గుండ్ల దేశం గుంతల గ్రామాలను స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వివిధ ప్రధాన ఉపాధ్యాయులు గ్రామాల్లో సందర్శించి ప్రైవేట్ పాఠశాలల వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదంతో గ్రామాల్లో వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి దాదాపు 20 మందిని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు లను ప్రభుత్వ పాఠశాలకు చేర్పించే విధంగా వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలకు చేర్పించడం లేదని తెలిపారు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా విద్యార్థుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను మరియు నోటు పుస్తకాలు మూడు జతల యూనిఫామ్ లు బెల్టు టైల్స్ కావలసినటువంటి హిట్టులో డొక్కా సీతమ్మ గారి పేరు మీదగా పోషకాలతో నిండిన మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేస్తున్నారని వీటితో పాటు ప్రతిరోజు విద్యార్థినిల కు కోడిగుడ్లు చెక్కిలీలు రాగి జావా అందజేయడంతో పాటు తల్లికి వందనం అనే అత్యున్నత కార్యక్రమం ద్వారా పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలను అందజేస్తున్నారు కావున మనబడి నాడు లేదు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు ప్రతి గ్రామంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఎంఈఓ ప్రభాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరు పాల్గొన్నారు.

# కంచి కామాక్షమ్మ వారి ఆశీర్వాదాలు సర్వజనులపై ఉండాలి

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కంచి కామాక్షమ్మ అమ్మవారి ఆలయం ను కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బోయ చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేశ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ప్రార్థించారు. ఆలయ మహిమాన్విత వాతావరణం, ఆధ్యాత్మిక శోభ కుటుంబ సభ్యులను ఎంతో ఆకట్టుకుంది. అమ్మవారి కటాక్షం సర్వ జనులపై నిలవాలని కోరుకున్నారు. భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన కంచి కామాక్షమ్మ ఆలయాన్ని దర్శించడం ఎంతో ఆనందంగా ఉందని బోయ చంద్రశేఖర్ తెలిపారు. కుటుంబ సమేతంగా చేసిన ఈ పవిత్ర యాత్ర తమ జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ఫోటోలు దిగారు. దర్శనానికి వచ్చిన భక్తులు కూడా బోయ చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. ఆధ్యాత్మిక భావనలు, కుటుంబ బంధాలు, సంప్రదాయ విలువలను ప్రతిబింబించేలా జరిగిన ఈ దర్శనం స్థానిక భక్తుల ప్రశంసలను అందుకుంది.

# పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కంపూడి రాజాపై చర్యలు తీసుకోవాలి..



**కర్నూలు హాస్పిటల్, మే 19, ప్రభాతవార్త :** కర్నూలు కలెక్టరేట్ ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవి కుమార్ డిమాండ్ చేశారు. జక్కంపూడి రాజా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుయువత నాయకులు జిల్లా పోలీస్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసి, త్రీటౌన్ సీఐని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడిన ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దళిత పోలీసు అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని నాయకులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులను బెదిరించడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పామన్నా, మల్లికార్జున గౌడ్, శివ, ప్రభాకర్, చంద్రశేఖర్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలను తెలసుకునేందుకు గ్రామసభ

**పాములపాడు, మే 19, ప్రభాతవార్తః** గిరిజనుల సమస్యలు తెలుసుకునేందుకు మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, ఎంపీడివో చంద్రశేఖర్‌లు గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో జన్ భాగిదారి-సబ్‌సే దూర్, సబ్‌సే పహ్లే కార్యక్రమంలో భాగంగా వేంపెంట చెంచు కాలనీలో గ్రామ సభ నిర్వహించారు. ఈకార్య క్రమానికి ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడివో చంద్రశేఖర్, తహాశీల్దార్ సుభద్రమ్మ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి మౌలిక వసతులు, తాగునీరు, విద్య, వైద్యం తదితర వాటిని తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను వారికి వివరించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పక్కా గృహాలు, జీవనోపాధిపై అధికారుల దృష్టికి గిరిజనులు తెచ్చారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



# వర్గపోరు..బట్టబయలు..!

(మొదటి పేజీ తరువాయి ) : ఇటీవల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరెండేళ్లు అవుతున్న తమకు ఎక్కడ కూడా ప్రాధాన్యత ఇవ్వకుండా ఒక వర్గం వారే తమ పనులు చేయించుకుంటున్నారని తిక్కారెడ్డి వర్గం ఆరోపించడంతో పాటు ఏ ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినా ఒక్క రాఘవేంద్రరెడ్డి వర్గమే ముందుండి తమను నిర్లక్ష్యం చేస్తున్నారని తిక్కారెడ్డి వర్గం మండిపడుతోంది.. ఈ నేపథ్యంలోని తిక్కారెడ్డి వర్గీయులు వచ్చి పంచాయతీ కార్యాలయంలో ఉన్న రాఘవేంద్రరెడ్డి వర్గీయులను నిలదీసారు..ఎలాంటి అధికారం లేకుండాలనే ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలా తిష్ట వేస్తారని, మీరొక్కరే టీడీపీ క్యాడరా..మేము కూడా టీడీపీ క్యాడర్‌కు చెందిన వారమని వాదించారు..దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఇరు వర్గీయుల అరుపులతో ఆ ప్రాంతం దద్దరిల్లింది..కోసిగిలో మంగళవారం వారపు సంత కావడంతో సంతకు వచ్చిన వారందరూ పంచాయతీ కార్యాలయంలోకి వచ్చారు.. దీంతో పంచాయతీ కార్యాలయ ఆవరణం ప్రజలతో కిక్కిరిసింది..ఇక ఇరు వర్గాల పరిస్థితి అదుపు తప్పి చేతులు, చేతులు కలిపే సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసారు.. ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అక్కడ ఉన్న ప్రజలను బయటకి పంపించి ఇరు వర్గాల తెలుగు తమ్ముళ్లను వేరు వేరు చేసి చేరో గదులలో వారిని పంపించారు..కాగా ఇరు ఇరు వర్గీయుల నాయకుల సంవాదంను అదుపు చేసి సముదాయించారు..పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న పరిస్థితి గురించి వెంటనే ఎంపీడీవో ఎస్.ఎం.బాషాకు సమాచారం ఇచ్చారు.. వెంటనే ఆయన కార్యాలయం చేరుకుని ఎస్ఐ సమక్షంలో పంచాయతీ కార్యాలయ ప్రధాన గేట్‌కు తాళం వేసారు..దీంతో ఆ ప్రాంతం శాంతించింది..అనంతరం ఇరు వర్గాల నాయకులను ఎస్ఐ రమేష్‌రెడ్డి స్టేషన్‌కు తీసుకెళ్లి సిఐ మంజునాథ్‌తో కౌన్సిలింగ్ ఇప్పించారు.. ఏ నియోజకవర్గంలో చూసిన నేతల మధ్య లుకలుకలు కనిపిస్తున్నాయి.. మనస్పర్థలతో కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుస్తోంది..

# పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీరగోవిందమ్మ**




**మంత్రాలయం, మే 19, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలోని బాలికలు పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీరగోవిందమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో కిషోర వికాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలన్నారు. అలాగే పీసీఎంఎ, డీవీ, ఆర్‌టీఈ చట్టాల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుమిత్రమ్మ, సుజాత, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌ను విజయవంతం చేయండి

**: మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారిణి అనురాధ, తహసీల్దార్ రమాదేవి**



**మంత్రాలయం, మే 19, ప్రభాతవార్త;** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌ను విజయవంతం చేయాలని మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారిణి అనురాధ, తహసీల్దార్ రమాదేవి కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ 1506-2026 నుంచి 14-07-2026 వరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ లిస్ట్ పరిశీలించడం జరుగుతుందన్నారు. సదరు పరిశీలనలో రాజకీయ పార్టీలు వారి తరపున బూత్ స్థాయి ఏజెంట్‌ను నియమించుకుని ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌ని విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పున: వ్యవస్థీకరణతో పాటుగా డబుల్ ఎంట్రీ తొలగింపుల విషయమై రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధిద్దాం

**- సీపీఎం నాయకులు**



**మంత్రాలయం, మే 19, ప్రభాతవార్త;** కామేడ్ర్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధిద్దామని సీపీఎం పార్టీ మంత్రాలయం నాయకులు హెచ్.జయ రాజు పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమాన్ని మంత్రాలయంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం పార్టీ మంత్రాలయం నాయకులు హెచ్.జయరాజు మాట్లాడుతూ పుచ్చపల్లి సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా బడుగు, బలహీనవర్గాల కోసం కష్టజీవుల కోసం, కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన ఏకైక వ్యక్తిగా పుచ్చలపల్లి సుందరయ్య నిలిచాడన్నారు. సుందరయ్య విద్యాభ్యాసం నుంచే పేదల అభివృద్ధి కోసం ఎన్నో ఉద్యమాలు నడిపి తెలంగాణ సాయుధ పోరాటంలో పేదలకు 10 లక్షల ఎకరాలు భూమిని పంచిన చరిత్ర పుచ్చలపల్లి సుందరయ్య గారికే దక్కుతుందన్నారు. ప్రజల కోసం నిరంతరం నిద్రాహారాలు లేకుండా శ్రమించి ఆఖరికి సుందరయ్య అనారోగ్యంతో 1985 మే 19వ తేదీన మరణించాడన్నారు. ఆయన ఆశయాల కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సీపీఎం కార్యకర్తలు టి.ప్రానీష్, టి.లక్ష్మన్న, జగదీష్, డి.ఆంధ్రయ, ఎం.రాజు, డానియేలు, రఘు పాల్గొన్నారు.

# తుంగభద్రలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**: 30 సంవత్సరాల అనంతరం కలుసుకున్న విద్యార్థులు : సమాజానికి సేవలు అందిస్తామన్న విద్యార్థులు**



**మంత్రాలయం, మే 19, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజానికి తమవంతు సేవలు అందిస్తామని పూర్వ విద్యార్థులు మోహన్‌రెడ్డి, రాజేంద్రగౌడ్, అశోక్, హనుమంతరెడ్డి, పింకీ, లలితలు అన్నారు. మంగళవారం తుంగభద్ర గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలు, మెమోంటోలను అందించి ఘనంగా సన్మానించారు. వారు చేసిన అల్లర్లను నెమరు వేసుకున్నారు. కావునా సమాజానికి ఉపయోగపడినప్పుడే మనిషికి విలువ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, నూర్‌బాషా, మారుతి, రాబర్ట్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తేచర్యలు తప్పవు

**- ఏడీఏ విజయశేఖర్**



**రుద్రవరం, మే 19, ప్రభాతవార్తః** ఎరువులను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే, ఎరువులను అధిక ధరలకు విక్రయించిన దుకాణాల యజమానులపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆలమూరు గ్రామంలోని పలుఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో ఏడిఏ విజయశేఖర్ అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమానులు బిల్లు బుక్కులు, స్టాక్ రిజిష్టర్ పట్టిక తప్పనిసరిగా మెయింటెన్ చేయాలన్నారు. అలాగే ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, బ్లాక్ మార్కెట్‌కు తరలించినా అటువంటి దుకాణాల లైసెన్సులు రద్దుచేయడం జరుగుతుందన్నారు. ఖరీప్ సిజన్‌కు సంబంధించి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచామని మండలంలోని రైతులు ఏవరు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి, రాజు, సిబ్బంది సునీల్‌కు, దుర్గా ప్రసాద్‌లు ఉన్నారు.

# సైబర్ మోసాల పై అవగాహణ కార్యాక్రమం




**నంద్యాల క్రైమ్, మే 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెంచనర్ల సంఘం అద్వర్యంలో నంద్యాల జిల్లా శాఖ అద్వర్యంలోమంగళవాము ఉదయం సైబర్ క్రైమ్అవగాహణ కార్యక్రమము ఘనంగా నిరక్వహించారు. విశ్రాంతి ఉద్యోగుల సైబరు నేరగాళ్లబారీన పకుండా అవగామణ కల్పించేందుకు ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసదసుంసకునంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టరు ప్రబాదకరరెడ్డి ముఖ్య అథిదిగా హా.రైవలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్బముగా సిఐ ప్రబాదకరరెడ్డి మాట్లాడుతూ కంన్యుటర్లు ఇంటర్నెట్ మొబైల్ పోన్ల ద్వారా వ్యక్తిగత సమాచారము దొంగిలించడము ఆర్థిక మోసాలు చేయడము హ్యాకింగ్ వంటి సైబర్ నేరాలు రోజు రోజుకుపెరుగుతున్నాయని తెలిపారు ముఖ్యంగా బ్యాంకు అదికారులు లేదా పోలీసు పేరుతో పోన్ చేసి ఓటిపి వివరలు అఈడిగి డబ్బులు కాజేచయడము నకిలీ లింకులు పంపించి బ్యాంక్ ఖాతా వివరాలు సేకరించడము వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా మహిళలను వేదించడము అనుమతి లేకుండా కంప్యుటరు వ్యవస్థలోకి చొరబడి రహస్య సమాచారాన్ని దొంగిలించడము వంటి చర్యలు సమాజానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా రిటైడ్ ఉద్యోగులను లక్షయంగా చేసుకుని సైబరు నేరగాల్లు అర్థికదోపిడికి పాల్పడుతున్నారని అందువల్ల సెల్ పోన్ను జాగ్రత్తగా ఉపయోగిస్తూ వ్యక్తిగ త సమాచారాన్ని ఎవరితోను పంచుకోవద్దరి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచనర్ల సంఘం ప్రదాన కార్యదిర్శి లింగస్వామి మాట్లాడుతూసైమర్ నేరాల వ్యవస్థీకృత రూపం దల్చాయని ముఖ్యవంగా విశ్రాంతి ఉద్యోగుల ఉద్యోగులు మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోన్ల డిజిటల్ వాలాదేవీలను సురక్షితముగా వినియోగించు కోవాలని సభ్యులకు సూచించారు.

# బడి పిలుస్తోంది కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన



**నందికొట్కూరు, మే 19, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం సుబ్బారావు పేట 27వ అంగన్వాడీ కేంద్ర పరిధిలో బడి పిలుస్తోంది బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలనే (ఎన్రోల్మెంట్ డ్రైవ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు ఇంటింటికి వెళ్ళి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించడమే కాక యూనిఫారం, పాఠ్యపుస్తకాలు, అర్హులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అంధిస్తారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శిద్దయ్య, సావిత్రి, సిఆర్పిలు రోజారాణి, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త జి.పుష్పలత, వివిధ పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# చెంచుకాలనీలో సమస్యలుంటే.. తమదృష్టికితెస్తే పరిష్కరిస్తాం..!

**- ఎంపిడిఓ సుమిత్రమ్మ..**



**పగిడ్యాల, మే 19,ప్రభాతవార్త :** చెంచుకాలనీలో ఏమైనా సమస్యలు వుంటేతమ దృష్టికితెస్తే పరిష్కరిస్తామనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం చెంచుకాలనీ వాసులుతో గ్రామసభ నిర్వహించారు. జన్ జాతీయ గరిమ ఉత్సవ్ జన్భాగీదరి అభిమాన్ సబ్బెదూర్ సబ్బు పెవాలే గిరిజన సమూదాయాల సాధికారత గిరిజన వారసత్వ పరిపుష్టి గిరిజన హక్కుల పరిరక్షణ జన్సున్యాయ్ కార్యక్రమంలో బాగంగా ఈనెల 21నుండి 23వతేదీ వరకు కాలనీలో పర్యటించి సమస్యలు వుంటే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. కాలనీలో రోడ్లు, తాగునీటిసమస్య, రేషన్కార్డులు, ఇంటిస్థలాలు, ఇల్లులేనివారు ఎవరైనావున్నా దరఖాస్తులు చేస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. పిల్లలను చదివిస్తున్నారాలేదా బాగా చదివించాలనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ సూచించారు. విటిడిప అధ్యక్షులు సుంకన్న మాట్లాడుతూ పగిడ్యాల చెంచుకాలనీలో 35కుటుంబాలున్నాయి. హౌసింగ్ బిల్లులు సంవత్సరమైనా రాలేదు, ఇంటి స్థలాలు, రేషన్కార్డులులేనివారున్నారు. 40యేళ్లక్రితం సిసిరోడ్లు వేశారు. శిథిలావస్థకుచేరుకున్నాయి. సిసిరోడ్లువేయించాలనీ కోరారు. డిఎస్సీలో ఇక్కరికి ఉద్యోగం రాలేదు. సుగాలీలు, ఎరుకలివాళ్లకు వస్తున్నాయనీ మాకు వచ్చే ఉద్యోగఅవకాశాలు వారు పొందు తున్నారనీ సుంకన్న తెలిపారు. అధికారుల బృందం కాలనీలో పర్యటించి సమస్యలు తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్,ఎంఈఓ -2, యర్రం మురళీమోహన్రెడ్డి, జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరెడ్డి, విఆర్ఓ అంజలి, పిఎస్ సతమ్మ విటిడిప కార్యదర్శి అరుణమ్మ, చెంచుకాలనీ వాసులు పాల్గొన్నారు.

## బడిపిలుస్తోంది కార్యమ్రంలో పాల్గొన్న మండల అధికారులు



**పగిడ్యాల, మే 19, ప్రభాతవార్త :** "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో మంగళవారం మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పగిడ్యాల పురవీదులలో బడిపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తహాశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, మండల విద్యాశాఖాధికారి యర్రం మురళీమోహన్రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్కుమార్, స్థానిక జెడ్పీపాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. నాణ్యమైన ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు యూనిఫామ్, షూస్, మధ్యహ్నాభోజనం మొదలగు తదితర సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇంటింటికి తిరిగి డ్రైవ్ నిర్వహించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలనీ తల్లిదండ్రులను కోరారు. ఈ స్పెషల్ డ్రైవ్లోభాగంగా పాలమర్రి, ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురి విద్యార్థులను చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ పాలమర్రి పాఠశాల ఉపాధ్యాయులు శంషాద్, గిరి, ముర్తుజావలి, రామలక్ష్మి, జంగిల్సాహెబ్, ఉపాధ్యాయులు, సిఆర్పి మంధనాయుడు, గ్రామప్రజలు పాల్గొన్నారు. బడిపిలుస్తోంది కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొనడం విశేషం,

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్పూర్తితో పనిచేద్దాం - సిపిఎం



**పగిడ్యాల, మే 19, ప్రభాతవార్త :** కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య స్పూర్తితో పనిచేద్దామనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్సాహెబ్ అన్నారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్బంగా పక్కీర్ సాహెబ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అభివృద్ధి కోసం కృషిచేశారన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పేదల కోసం నిరంతరం కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు ఈశ్వరమ్మ, బీరమ్మ, రామచంద్రుడు, శ్రీనివాసులు, తిక్కస్వామి, మద్దిలేటి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**- ఎంఈఓ శ్రీనివాసరెడ్డి**




**హాలహర్వి, మే 19, ప్రభాతవార్త;** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్రెడ్డి కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిట్రవట్టి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి వేలాది రూపాయల ఫీజులు చెల్లించి నష్టపోవద్దని సూచించారు. పిల్లలు విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లలు విద్యావంతులైనప్పుడే కుటుంబం అన్నివిధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజేంద్ర, సీఆర్పీ ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల కోసం పని చేయాలి



**నందికొట్కూరు, మే 19, ప్రభాతవార్త:** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయసాధన కోసం పనిచేద్దామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో సుందరయ్య 41వ వర్ధంతి సభ టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు నెల్లూరు జిల్లా అలగానిపాడులో జన్మించిన పుచ్చలపల్లి సుందర్ వెంకటరామిరెడ్డి తన భాగానికి వచ్చిన భూములను పేదలకు, సిపిఎం పార్టీకి అంకితం చేసి బడుగుబలహీన వర్గాల ప్రయోజనం కోసం రెడ్డి అనే పదాన్ని తొలగించి సుందరయ్యగా పేరు నామకరణం చేసుకొని దక్షిణాధి రాష్ట్రాల్లో సిపిఎం పార్టీని నిర్మించడం కోసం కృషి చేశారని వారు కొనియాడారు9. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, పక్కీర్సాహెబ్, ఆంజనేయులు, గోపాల్, గోకారి, స్వామినాయుడు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



**రుద్రవరం, మే 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మీ తెలిపారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ బుధవారం ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ, కో అప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు అయా శాఖల అధికారులు తమ తమ నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

# వైసిపి హాయంలోనే దళితులపై దాడులు



**నందికొట్కూరు, మే 19, ప్రభాతవార్త :** గత వైసిపి హాయాంలో 2019 నుండి 2024 వరకు దళితులపై అనేక రకాలుగా దాడులు జరిగాయని నందికొట్కూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ వీరం ప్రసాద్రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్రెడ్డి అన్నారు. మంగళవారం టిడిపి నాయకులు పట్టణంలోని దళిత డ్రైవర వీధి సుబ్రమణ్యం మృతిచెంది ఏడాది గడిచిన సంధర్బంగా ఎబియం పాలెం(దళితవాడ)లో పర్యటించి వైసిపి హాయాంలో దళితులపై జరిగిన దాడులను వివరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్సీ డ్రైవర్గా పనిచేస్తున్న దళితుడు వీధి సుబ్రమణ్యం సదరు ఎమ్మెల్సీతో తలెత్తిన వివాదం వలన హత్యకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయని, శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఘనత వైసిపి నాయకులకే దక్కుతుందన్నారు. వైసిపి ఐదేళ్ళ పరిపాలనలో రాజకీయ అండతో అధికారాన్ని ఎలా ధుర్వినియోగం చేస్తున్నారో వారిలో జవాబుదారి తనం ఎంతలా లోపించిందో చెప్పడానికి ఈ ఘటనే స్పష్టమైన నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బాస్కర్రెడ్డి, ధర్మారెడ్డి,పలుచాని మహేశ్వర్రెడ్డి, షకీల్ అహ్మద్, కళాకర్, నిమ్మకాయల రాజు, సత్యనందం, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు దుకాణాలు బంద్ విజయవంతం




**నందికొట్కూరు, మే 19, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల బంగారు కొనుగోలు విషయంలో దేశ ప్రజలు ఒక సంవత్సరం పాటు వేచి చూడాలని పిలుపు ఇవ్వడంతో పాటు బంగారంపై అధిక పన్నులు విధించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్లో బాగంగా నందికొట్కూరు పట్టణంలో మంగళవారం బంగారు దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ సంధర్బంగా నందికొట్కూరు షరాఫ్ బజార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు కూడవెల్లి శ్రీరాములు మాట్లాడుతు స్వర్ణకార వృత్తిని నమ్ముకొని రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా లక్షలాధి మంది కార్మీకులు ఉన్నారని దేశ ప్రధాని నిర్ణయంతో కార్మీకులు రోడ్డున పడుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బంగారు వ్యాపారంలో కార్పోరేట్ రంగ ప్రవేశం చేయడంతో పాటు విపరీతమైన పోటీ నెలకొనడంతో స్వర్ణకార వృత్తినే నమ్ముకున్న చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గతంలో పోలీస్తే బంగారు ధరలు కూడా విపరీతంగా పెరిగిపోవడంతో వ్యాపారాలు కూడా తగ్గిపోయాయన్నారు. ఈ పరిస్థితుల్లో బంగారం కొనవద్దని దేశ ప్రధాని పిలుపు ఇవ్వడంతో తమ పరిస్థితి పెన్నం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆయన తెలిపారు. పెరుగుతున్న బంగారు ధరలకు అడ్డుకట్టు వేసి స్వర్ణకారుల సంక్షేమం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు వేసి బంగారు కొనుగోలు విషయంపై స్వర్ణకారులకు అనుకూలంగా తమ నిర్ణయాన్ని ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు వ్యాపారులు సురేంద్ర, సుధాకరాచారి, ప్రసాద్. సుబ్రమణ్యం, నరసింహాచారి, సుభాన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి

**- ఎంఈవో వెంకటస్వామిరెడ్డి**



**రుద్రవరం, మే 19, ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఎంఈవో వెంకటస్వామిరెడ్డి పిల్లల తల్లిదండ్రులను కోరారు. మంగళవారం ఎంఈవో మాట్లాడుతూ మండల కేంద్రం రు ద్రవరంలోని పలుకాలనీల్లో ఉన్న బడిఈడు పిల్లల వివరాలు సేకరించి వారి ఇళ్ళవద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మీ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని వారు కోరారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో నైపుణ్యాభివృద్ధితో విద్యార్థులకు తరగతి గదులను, అతా ్యధునిక టెక్నాలజీతో కూడిన విద్యను పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని క్రమశిక్షణతో విద్యను అందించడం ప్రభుత్వ బడుల్లోనే జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో-2 లక్ష్మీ, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం అన్నారు.

# గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**కొత్తపల్లి, మే 19, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శివపురం ప్రత్యేక అధికారి తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని శివపురం గూడెం నందు జన్ జాతీయ గరిమ ఉత్సవ్లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు సంక్షేమపథకాలు ప్రజలకు నేరుగా చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం జన్ జాతీయ గరిమ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. జన్ భాగిదారి అనే నిదానంతో అధికారులు నేరుగా గిరిజన గ్రామాలకు వెళ్లి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తామన్నారు. ఈక్యాంపుల ద్వారా అధార్కార్డు, రేషన్కార్డు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. అనంతరం శివపురం గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రజలతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో విఆర్వో అన్వరుల్లా, పంచాయితీ కార్యదర్శి షేక్ అజ్మతున్నిసా, శివపురం గూడెం ప్రజలు పాల్గొన్నారు.

# సీలింగ్ భూములను సాగుచేస్తున్న వారికి హక్కులు కల్పించండి



**నంద్యాల టౌన్, మే 19, ప్రభాతవార్త :** నంద్యాల మండలంలోని బీమవరము సిలింగు భూములను సాగు చేసుకుంటున్న వారికి హక్కులు కల్పించాలని లబ్దిదారులు మంత్రి యన్యండి ఫరూక్ను కోరారు. బీమవరము గ్రామంలోగత 30 సంవత్సరాల క్రితము ఎస్సి, యస్టి బిసి మైనార్టిపేద ప్రజలకు సీలింగు భూమిని పంపిణీ చేశారు. లబ్దిదారులు వర్షము అదారముగా పంటలు పండించుకుని జీవిస్తున్నారు. లబ్దిదారులుకొందరు ఊర్లో లేకపోవడముతో భూమిలేని పేదలుకొందరు సాగు చేసుకుంటున్నారు. 150ఎకరాల సీలింగుభూమిలో భూమిలేని నిరుపేదలు 60ఎకరాలు సాగు చేసుకుంటూ ఉన్నారు. గత ప్రభుత్వం ఇళ్లపట్టాల కొరకు 10ఎకరాలు స్వాదీనము చేసుకున్నారు. కొందరికి రెవున్యు రికార్డుల హక్కులు ఉన్నప్పటికి మీకు వేరోక చోట భూమి చూపిస్తామన్నారు. ఇంత వరకు చూపలేదు. సాగులో ఉన్న వారికి రెవున్యు రికార్డులో హక్కులు కల్పించిపట్టాలివ్వాలని గతంలో రెవెన్యు అదికారులకు విజ్ఞప్తి చేశాము కాని వారు స్పందించ లేదు కావున మీ హయంలోనైనా మాకు రికార్డులో హక్కులు కల్పించాలని వారు కోరారు.

# మోటారు బైకును డీకొట్టిన బస్సు వ్యక్తిగాయాలు



**నంద్యాల, మే 19, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా గోవిందపల్లె మెట్ట వద్ద రోడ్డు ప్రమాదము జరిగింది.రుద్రవరము నుండి నంద్యాల వైపు వెళ్లుతున్న ఆర్టిసి బస్సు కామరాజపల్లె రోడ్డు వైపు వెళ్లుతున్న పెద్ద సిద్దయ్య అనే వ్యక్తి మోటారు బైకుని డీకొట్టింది. దీనితో పెద్దసిద్దయ్య తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల అతనిని హుటా హుటిన శిరువెళ్ల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచరము తెలుపుకున్న శిరువెళ్ల పోలీసుల సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషిచేద్దాం..!



**కొత్తపల్లి, మే 19, ప్రభాతవార్త:** పుచ్చలపల్లి సుందరయ్య ఆశయం నేటి తరానికి స్ఫూర్తి అని ఆయన ఆశయసాధకు కృషిచేద్దామని సిపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ స్వాములు నాయకులు ఎన్ సంజీవరాయుడు అన్నారు. వారు మంగళవారం మండల పరిధిలోని సింగరాజుపల్లి గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శాలకు కట్టుబడి సమానత్వ సమాజమే లక్ష్యంగా జీవించిన మహనీయుడు మహా మానవతివాది పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వామ్య రాజరిక పాలనకు వ్యతిరేకంగా నిలబడి మడమ తిప్పని యోధునిగా చరిత్రకెక్కిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు సుందరయ్య అని కొనియాడరు. ఆ మహనీయుడు బాటలో కమ్యూనిస్టులందరు ఐక్యమై ముందుకు సాగి మతోన్మాద పెనుభూతాన్ని తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిపీఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్న పథకానికి భక్తులు విరాళాలు




**మహానంది, మే 19, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం అమలుచేస్తున్న నిత్యాన్న పథకానికి భక్తులు విరాళాలు అందజేశారు. మంగళవారం మెదక్ జిల్లా యమనం పేట గ్రామానికి చెందిన రంజిత్కుమార్ రూ.5,116లు, కడప జిల్లా యర్రగుంట్ల గ్రామానికి చెందిన వీర నిఖీలేశ్వర్రెడ్డి రూ.10,116లు విరాళం అందజేశారు. దేవస్థానం అన్నవితరణ ఇంచార్జ్ రాం శివ వీరికి బాండ్తో పాటు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# గంగ జాతరలో పాల్గొన్న మంత్రి బీసీ సతీమణి బీసీ ఇందిరారెడ్డి

**కొలిమిగుండ్ల, మే 19, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గంగజాతర కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు. ఆమెకు గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు గజమాల వేసి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు సింగిల్ విండో అధ్యక్షులు శివారెడ్డి, కొలిమిగుండ్ల మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, సూరి, వెంకటేశ్వర్లు, చౌదయ్య, గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలు బోనాలతో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.



04 page 20_04 page 20.qxd 19-05-2026 PM 11:10 Page 1



# బాలికా విద్యతోనే.. సమాజ ప్రగతి



**: బేటీ బచావో – బేటీ పడావో పథకంలో ల్యాప్‌టాప్‌ల పంపిణీ**

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :**
బాలికల విద్యాభివృద్ధే సమాజ ప్రగతికి పునాది అని, ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యలో ఆపేయకుండా కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బేటీ బచావో – బేటీ పడావో పథకంలో భాగంగా 20 24 25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన పేద వర్గాలకు చెందిన 12 మంది బాలికలకు జిల్లా కలెక్టర్ ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విద్యార్థులు చదువును మధ్యలో ఆపకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ, కఠోర శ్రమ, ఆత్మవిశ్వాసం అవసరమని తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డిజిటల్ విద్య ఎంతో ముఖ్యమైందని పేర్కొంటూ, విద్యార్థులు ల్యాప్‌టాప్‌లను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు కూడా ఉన్నత విద్యలో రాణించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. బేటీ బచావో – బేటీ పడావో పథకం ద్వారా బాలికల విద్య, భద్రత, సాధికారత కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ప్రతి బాలిక తన ప్రతిభను నిరూపించుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని, తల్లిదండ్రులు కూడా బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులకు.. స్థల పరిశీలన



**కర్నూలు అర్బన్ మే 19 ప్రభాతవార్త:**
కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రూ. 3 కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులకు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్థల పరిశీలన చేశారు. మార్కెట్ యార్డు అభివృద్ధి, వ్యాపార వసతుల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న నిర్మాణ పనులపై అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పాత మార్కెట్ యార్డులోని మాధవాచారి సైట్‌లో కమిషన్ ఏజెంట్లు, వ్యాపారస్తుల కోసం నిర్మించనున్న 30 షాపుల స్థలాన్ని పరిశీలించారు. అలాగే కొత్త మార్కెట్ యార్డులో కూరగాయల వ్యాపారుల కోసం ప్రతిపాదించిన 40 దుకాణాల నిర్మాణ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. అదనంగా కొత్త మార్కెట్ యార్డు దక్షిణ భాగంలో నిర్మించనున్న 14 కమర్షియల్ షాపుల స్థలాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. 2023లో ప్రారంభించిన 16 షాపుల నిర్మాణ పనులపై కూడా అధికారులు వివరాలు అందించారు. ఆ పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయని, ఇప్పటికే రూ.14.5 లక్షల బిల్లులు క్లియర్ చేసినట్లు కమిటీ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి తెలిపారు. అసంపూర్తిగా ఉన్న షాపుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ద్వారా త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామని కార్యదర్శి తెలిపారు. జెసి వెంట ఏడి నారాయణమూర్తి, డి ఈ రఘురామిరెడ్డి, కార్యదర్శి ఆర్ జయలక్ష్మి మార్కెట్ యార్డ్ సిబ్బంది ఉన్నారు

# నేడు మెడికల్ షాపుల బంద్ ప్రత్యామ్నాయ షాపుల వివరాలు

**: మెడ్‌ప్లస్, అపోలో, ప్రభుత్వ ఆసుపత్రుల ఫార్మసీలు**

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :**
ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ మరియు రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు, కర్నూలు డ్రగిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 20న జిల్లాలోని అన్ని మెడికల్ షాపులు బంద్ నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డి. హరి హర తేజ తెలిపారు. బంద్‌కు ప్రధాన కారణాలుగా ఆన్‌లైన్ ఫార్మసీల నిషేధం, కార్పొరేట్ సంస్థలు అందిస్తున్న భారీ డిస్కౌంట్ల నియంత్రణ లేదా తొలగింపు, డోర్ డెలివరీ విధానాన్ని నిషేధించడం వంటి డిమాండ్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ అంశాలపై ప్రభుత్వ దృష్టి ఆకర్షించేందుకు బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అయితే ప్రజల సౌకర్యార్థం మెడ్‌ప్లస్ ఫార్మసీలు, అపోలో ఫార్మసీలు, నర్సింగ్ హోమ్స్‌లోని ఫార్మసీలు, ప్రభుత్వ ఆసుపత్రుల ఫార్మసీలు సాధారణంగా పనిచేస్తాయని తెలిపారు. ప్రజలు అవసరమైన మందులను ఈ కేంద్రాల ద్వారా పొందవచ్చని సూచించారు. అత్యవసర మందులు అందుబాటులో లేకపోతే డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కర్నూలు – 9676427627, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కర్నూలు రూరల్ మరియు ఆదోని – 7382934335, అసిస్టెంట్ డైరెక్టర్ కర్నూలు – 7382934322 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# 6వ వార్డులో కొనసాగిన మన నగరం మన బాధ్యత



**కర్నూలు హాస్పిటల్ మే 19 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని 6వ వార్డులో "మన నగరం మన బాధ్యత కార్యక్రమం 21వ రోజు కొనసాగింది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా ఆదేశాల మేరకు టీడీపీ నగర అధ్యక్షుడు కొరకంచి రవి ఆధ్వర్యంలో యూనివర్సల్ స్కూల్, గడ్డ స్ట్రీట్ ప్రాంతాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ నిలోఫర్, బూత్ ఇంచార్జిలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులపై ఆరా తీశారు. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కొరకంచి రవి తెలిపారు. కార్యక్రమంలో టీజీ రమేష్, మహబూబ్, గఫూర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకులపాడు లో ఉపాధి పనుల ఆకస్మిక తనిఖీ



**వెల్దుర్తి, మే 19,ప్రభాతవార్త :**
వెల్దుర్తి మండలంలోని చెరుకులపాడు గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఈసీ పృథ్వీరాజ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. జలధార జల హారతి కార్యక్రమంలో భాగంగా పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి కూలీల మస్టర్ ను తనిఖీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలందరూ వేకువ జామున నే రావాలని సూచించారు. పనుల వద్ద తప్పనిసరిగా త్రాగునీరు ఉంచాలని ఆదేశించారు.

# బాల్య వివాహాలు చేస్తే నేరం

**: అత్యవసర సమయంలో 112 100 ఫోన్ చేయండి**
**: పోలీసులు అందుబాటులోకి వస్తారు : పట్టణ సీఐ**



**డోన్ మే 19 ప్రభాతవార్త :**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డోంట్ సబ్ డివిజన్ శక్తి టీం తో మహిళలకు అవగాహన అవసరమని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అన్నారు మంగళవారము పట్టణంలోని జంగల్ కాలనీలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీతే నేరమని అదే విధంగా చిన్నపిల్లలపై జరిగే నేరాలు గురించి అవగాహన కల్పించారు ఏవైనా సమస్యలు వస్తే ప్రజలు వెంటనే 10 98 ఫిర్యాదు చేయవలెను ఈ విధంగా అత్యవసర సమయంలో 112 100 ఫోన్ చేయవలెనని తెలిపారు సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 19 30 కి ఫోన్ చేయవలెనని తెలిపారు మైనర్లు కూడా వాహనాలను ఇవ్వకూడదని వారి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు మైనర్ల వల్ల వారి తల్లిదండ్రుల ఇబ్బంది పడతారని తెలిపారు అదేవిధంగా చిన్ని చిన్ని సమస్యల వల్ల ఇంటి పరిసర ప్రాంతాల్లో ఘర్షణల పాల్పడడం మంచిది కాదని ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులను ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలని మహిళలకు సూచించారు

# రావు బహుదూర్ శేషారెడ్డి స్ఫూర్తితో.. రాజకీయాల్లో వచ్చా

- ఆయన బాటలోనే విద్య, సామాజిక సేవలు అందించాను
- రాజకీయాల్లో మీరు ఆదరించడం వల్లే అభివృద్ధి చేశాను
- ప్రస్తుత పాలకులు వాటిని కొనసాగించలేక పోతున్నారు
- మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన




**బేతంచెర్ల, మే 19, ప్రభాతవార్త:**
డోన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రావు బహుదూర్ బీపీ శేషారెడ్డి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో రావడం జరిగిందని అదేబాటలోనే తాను సేవలు అందించానని మాజీ రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. రావు బహుదూర్ శేషారెడ్డి 141వ జయంతి సందర్భంగా స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవరెడ్డితో కలిసి శేషారెడ్డి హైస్కూల్ ప్రాంగణం నందు శ్రీనాథ్‌రెడ్డి ఏర్పాటు చేసిన బీపీ శేషారెడ్డి నూతన విగ్రహావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీపీ శేషారెడ్డి నాడు డోన్ ఎమ్మెల్యేగా విద్య, వైద్యం, అధ్మాతిక రంగాల్లో ఎన్నో సేవలు చేశారని అవి నేటికి ఆదర్శనీయంగా నిలిచాయన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయ ప్రవేశం చేయడం జరిగిందన్నారు. మీరు ఆదరించడం వల్ల రాజకీయాల్లో రాణిస్తు ఆయన బాటలోనే విద్యాసంస్థలు, వైద్యశాలలతో పాటు రోడ్లు, అధ్యాత్మిక రంగాలను సామాజిక సేవలను నియోజకవర్గంలో అన్నిప్రాంతాలకు సమానంగా అందించడం జరిగిందన్నారు. అయితే నేటి పాలకులు గతంలో తెచ్చిన విద్యాసంస్థలను కొనసాగించేందుకు కూడ ఇబ్బందులు పడుతన్నారన్నారు. ఇక శేషారెడ్డి హైస్కూల్ ప్లాంట్‌లు వేసి విక్రయిస్తున్నారని ఆరోపణ చేసే వారందరు ప్రతిరోజు ఉదయం అదే ప్రాంగణంలోనే వాకింగ్ ఎలా చేస్తున్నారని అరోపించే ముందు ఆలోచించాలని హితవు పలికారు. అలాగే ఆయన సోదరుడు బుగ్గన హరిహరనాథరెడ్డి రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన జుమ్మును పారిశ్రామిక వేత్త బుగ్గన సంజీవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసీపీ నాయకులు బాబురెడ్డి, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు, బీపీ శేషారెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైకాపా యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఘనస్వాగతం



**పగిడ్యాల, మే 19,ప్రభాతవార్త :**
పగిడ్యాల మండలం ఎం.గణపురంలో మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర వైకాపా యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం ఎన్.గణపురంలో మంగేశ్వరెడ్డి ఎల్లమ్మ, జంబులమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మంగేశ్వరెడ్డి ఆహ్వానం మేరకు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హాజరయ్యారు. మంగేశ్వరెడ్డి కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో మాట్లాడారు వారు సంతోషం వ్యక్తం చేశారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఎన్.గణపురం వస్తున్నాడనీ తెలియడంతో పగిడ్యాల, మిడుతూరు, పగిడ్యాల, కొత్త పల్లె మండలం లోని వివిధగ్రామాల నుండి వైకాపా శ్రేణులు, అభిమానులు పాల్గొని సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పర్వతరెడ్డి శ్రీనివాసరెడ్డి, నందికొట్కూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ తువ్వ చిన్న మల్లారెడ్డి, వైకాపా నాయకులు రమేష్‌నాయుడు, గణపురం మాజీ సర్పంచ్ పర్వతరెడ్డి ప్రతాపరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవుడి స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకోం..!

**: కమిషనర్ అవినీతి వల్లే ఎమ్మిగనూరులో ఉద్రిక్తతలు**
**: వైఎస్ఆర్సీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి**



**ఎమ్మిగనూరు మే 19, ప్రభాతవార్త :**
పట్టణంలోని ఖికోతుల బావిఖి ఆంజనేయ స్వామి ఆలయ భూమి వివాదానికి మున్సిపల్ కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలే కారణమని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే ఎమ్మిగనూరులో కమిషనర్ తన స్వార్థ ప్రయోజనాల కోసం ఉద్రిక్తతలు రేపుతున్నారని మండిపడ్డారు. ఆలయ స్థలంలో ప్రైవేట్ బంకులు (షెడ్లు) వేయించడానికి కమిషనర్ డబ్బులు వసూలు చేశారనే ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేకనే, ఇక్కడ బండలు పాతి భక్తులను, ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. కమిషనర్ నిజాయితీపరుడైతే ఈ వివాదమే వచ్చేది కాదన్నారు. కమిషనర్‌కు కేవలం గుడి స్థలమే రోడ్డు మార్జిన్‌లా కనిపిస్తోందా? అని ఆయన ప్రశ్నించారు. గాంధీ సర్కిల్ నుంచి సోగనూరు రోడ్డు వరకు ఎన్నో అక్రమ నిర్మాణాలు, అక్రమ అంగళ్లు ఉన్నా పట్టించుకోకుండా, కేవలం ఆలయాన్నే లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని నిలదీశారు. రోడ్డు విస్తరణ చేయాలనుకుంటే గాంధీ సర్కిల్ నుంచే మొదలుపెట్టాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేవాలయ భూములను, దేవుడి మాన్యాలను కాపాడాలని చెప్తుంటే, ఇక్కడి కమిషనర్ అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దేవుడి స్థలాన్ని కాపాడాలని శాంతియుతంగా అడుగుతున్న భక్తులను, హిందూవులను గుండాలు, రౌడీల్లా భావించి సుమారు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం, అక్రమంగా అరెస్టులు చేయించడం, కేసులు పెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఖండించారు. భక్తులెవరూ వారి సొంత ఇళ్ల కోసం స్థలాలు అడగటం లేదని, కేవలం దేవుడి గుడి కోసమే పోరాడుతున్నారని గుర్తు చేశారు. ఇది కేవలం రాజకీయ వివాదం కాదని, మొత్తం హిందువుల మనోభావాలకు సంబంధించిన సమస్య అని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి కూడా ఆంజనేయ స్వామి భక్తులే కాబట్టి, ఆయన వెంటనే స్పందించి కమిషనర్ మొండివైఖరికి అడ్డుకట్ట వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఇక్కడ కేవలం మూడు లేదా ఐదేళ్లు మాత్రమే ఉద్యోగం చేసి వెళ్ళిపోతారని, కానీ స్థానికంగా కలిసిమెలిసి ఉండేది తామేనని గుర్తు చేశారు. కేవలం స్వార్థ ప్రయోజనాలు, ధనదాహం కోసమే కమిషనర్ ఈ వివాదాన్ని పెద్దది చేస్తున్నారని, దేవుడి స్థలంతో పెట్టుకుంటే కమిషనర్ భవిషత్తుకే పెద్ద మచ్చగా మిగిలిపోతుందని, భగవంతుని ఆగ్రహానికి గురికాక తప్పదని గడ్డం నారాయణ రెడ్డి హెచ్చరించారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**సెట్కూరు సీఈఓ డాక్టర్ కే.వేణుగోపాల్.**
**నంద్యాల మే 19 ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో యువతలో మాదక ద్రవ్యాల దుష్పరిణామాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించడమైనది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత మాదక ద్రవ్యాల మాయాజాలానికి లోనవుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అలవాటు ప్రారంభంలో సరదాగా కనిపించినప్పటికీ, తర్వాత అది వ్యక్తి ఆరోగ్యం, మానసిక స్థితి, కుటుంబ జీవితం మరియు సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. యువత తమ లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. అలాగే విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ మరియు సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే జీవితంలో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలరని పేర్కొన్నారు. సోషల్ మీడియా మరియు చెడు స్నేహాల ప్రభావానికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నేరాల సంఖ్య పెరగడం, కుటుంబ సంబంధాలు దెబ్బతినడం మరియు సమాజంలో అస్థిరత ఏర్పడుతుందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలపై వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ కల్పనాధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ యువత తమ శక్తి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లు, మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, కష్టపడి పనిచేసే వారికే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి పథకాలను వినియోగించుకొని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించి సమాజంలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# దయాసాగర్ దీక్ష డ్రామా..

**ప్రజలను మోసం చేసే డబుల్ గేమ్ రాజకీయాలు..!**
**– డి. నజీర్ అహ్మద్ తీవ్ర విమర్శలు**



**ఎమ్మిగనూరు క్రైం, మే 19 ప్రభాతవార్త :**
బీజేపీ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ దయాసాగర్ ఈనెల 22న చేపట్టబోతున్న ఆమరణ నిరాహార దీక్ష పూర్తిగా రాజకీయ స్టంట్ మాత్రమేనని మాజీ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జనవరి 29న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కోతుల భావి స్థలంలో షెడ్ల నిర్మాణానికి స్వయంగా అంగీకరించి, అక్కడ గుడి ఉన్నందున నాన్ వెజ్ హోటల్‌కు అనుమతి ఇవ్వొద్దని కమిషనర్‌ను కోరిన వ్యక్తే ఇప్పుడు బయటకు వచ్చి గుడి స్థలం పేరుతో డ్రామాలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. కౌన్సిల్‌లో ఒక మాట, బయట మరో మాట మాట్లాడటం దయాసాగర్ రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం యూటర్న్ తీసుకొని, ఇప్పుడు శ్రీ ఆంజనేయ స్వామి పేరును అడ్డం పెట్టుకొని ప్రజల భావోద్వేగాలతో చీప్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా ఎదగడానికి దేవుడి పేరును వాడుకోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. బీజేపీలో ఉన్నాం కాబట్టి ఏం మాట్లాడినా ప్రజలు నమ్మేస్తారు.. ఎవరూ ప్రశ్నించరు..? అన్న అహంకార ధోరణితో దయాసాగర్ వ్యవహరిస్తున్నారని నజీర్ అహ్మద్ ధ్వజమెత్తారు. జనవరి 29న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో దయాసాగర్ మాట్లాడిన పూర్తి వీడియో క్లిప్పులను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రజల ముందుకు నిజాలు తీసుకురావాలని సవాల్ విసిరారు. కూటమిలోని రెండు వర్గాలు పరస్పరం ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటూ రాజకీయ నాటకాలు ఆడుతుండగా, మధ్యలో అమాయక చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నా వారి సమస్యలు పరిష్కరించకుండా, డబ్బులు తీసుకున్నారంటూ ఒక వర్గం.. తీసుకోలేదంటూ మరో వర్గం ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వ్యాపారులు మాత్రం "మేమెవరికీ డబ్బులు ఇవ్వలేదు" అని చెబుతున్నా, ఒకరు గంటలు కొడుతూ.. మరొకరు భాషణలు చేస్తూ ప్రజల సెంటిమెంట్‌తో రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయ గొడవలు రెచ్చగొట్టడం మానుకొని, స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని వ్యాపారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుడి కమిటీ సభ్యులు కూడా రాజకీయ ఎత్తుగడలు పక్కన పెట్టి, గుడి అభివృద్ధి కోసం న్యాయపరమైన మార్గాల్లో ముందుకు వెళ్లాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం అమాయక ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఇకనైనా ఆపాలని హితవు పలికారు.

# పెట్రోల్ ,డీజిల్ విపత్తు ప్రపంచానికి వర్తిస్తే ..

**: వైకాపా నేతలు తెదేపా ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గుచేటు..**
**– తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం ..**

**ఆదోని, మే19, ప్రభాతవార్త ప్రతినిధి ;**
పరాయి దేశంలో జరిగిన యుద్ధం వలన రవాణా కొరవడి పెట్రోలు ,డీజిల్ , గ్యాస్ ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయి ఉంటే , వైకాపా నేతలు మొసలి కన్నీళ్లు కారుస్తూ ప్రజలపై భారమంటూ నిరసనలు చేస్తుండడం సిగ్గుచేటు గా ఉందంటూ తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మి సలీం పేర్కొన్నారు .మంగళవారం స్థానిక తన ఉమ్మి ప్యాలెస్ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు వారు మాట్లాడుతూ 2019 లో వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పుడు 75 రూపాయలు లీటర్ పెట్రోల్ ధర ఉండేదన్నారు , 2024 లో ప్రభుత్వం పోయెలోపు ఆరు పర్యాయాలు పెంచి ప్రజలపై పన్నుల భారం మోపి 110 రూపాయలకు పెంచిన ఘనత జగన్ కె దక్కిందన్నారు. ఐదేళ్లకాలంలో సామాన్యుడి పెట్రోలు ,డీజిల్ ,గ్యాస్ ,కరెంటు బిల్లులు ,ఇలా ఒకటేంటి ఆఖరికి చెత్త పై కూడా పన్నులు వేసి నడ్డి విరగొట్టి జగన్ టాక్స్ వసూలు చేశారన్నారు . వైకాపా నేతలు నేడు ప్రజలపై ఎక్కడలేని ప్రేమలు చూపిస్తూ కూటమి ప్రభుత్వం పై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు తప్పితే వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధిలేదన్నారు .అందుకు ఉదాహరణే గతః ఎన్నికల 11 సంఖ్య ఫలితాలనీ అన్నారు. ఇప్పటికైనా వైకాపా నేతలు పెరిగిన ధరలపై ఆత్మపరిశీలన చేసుకోకపోతే రానున్న ఎన్నికల్లో ఆ సంఖ్యను సైతం కోల్పోతారనీ ఉమ్మి సలీం హెచ్చరించారు . ఈ సమావేశంలో తెదేపా మైనారిటీ శ్రేణులు పాల్గొన్నారు.

